# కెరటం న్యూస్

( సామాన్యుడి ఆయుధం )

హైదరాబాద్
శుక్రవారం
22-03-2024


వెల రూ.4/-
సంపుటి: 272 సంచిక: 15
పేజీలు: 04

Editor: Vanam Nagaiah


## గడప గడపకూ గ్యారెంటీ



వివరాలు 02లో..



# సీఎం కేజ్రీవాల్ అరెస్ట్

## ఢిల్లీలో టెన్షన్ టెన్షన్

- విచారించిన 12మంది అధికారుల బృందం
- దాదాపు 2గంటల విచారణ అనంతరం కేజ్రీవాల్ అరెస్ట్
- తాజా పరిణామాలతో సీఎం ఇంటివద్ద భారీగా పోలీసులు మోహరింపు
- పెద్ద సంఖ్యలో తరలి వస్తున్న ఆప్ నేతలు, కార్యకర్తలు.. సీఎం ఇంటి వద్ద ఆందోళన
- అరెస్ట్ సమాచారాన్ని కేజ్రీవాల్ భార్యకు తెలిపిన ఈడీ

**న్యూఢిల్లీ, కెరటం న్యూస్-మార్చి 21:**

దిల్లీ మద్యం పాలసీ కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. దిల్లీ ముఖ్యమంత్రి, ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్‌ను ఈడీ అధికారులు అరెస్టు చేశారు. దిల్లీ హైకోర్టులో చుక్కెదురైన గంటల్లో వ్యవధిలోనే కేజ్రీవాల్ నివాసానికి సెర్చ్ వారెంట్‌తో వెళ్లిన ఈడీ అధికారుల బృందం.. ఆయన్ను ప్రశ్నించిన అనంతరం అదుపులోకి తీసుకుంది. మరోవైపు, ఈడీ వైఖరిని నిరసిస్తూ కేజ్రీవాల్ ఇంటి వద్ద ఆప్ కార్యకర్తల మిగతా 2లో..

## మల్కాజిగిరిలో కాంగ్రెస్ జెండా

# ఎగరాలి

### సీఎం రేవంత్ రెడ్డి పిలుపు..



- కేసీఆర్ పతనానికి బీజం ఇక్కడే పడిందని వ్యాఖ్య
- కంటోన్మెంట్ ఉప ఎన్నికలోనూ గెలవాలని పిలుపు

"లోక్‌సభ ఎన్నికలు ప్రతిష్టాత్మకం. నా బలం, బలగం కార్యకర్తలే. మల్కాజిగిరిలో నేను ఎంపీగా పోటీ చేసినప్పుడు కొందరు నాయకులు అమ్ముడుపో యి నా, కార్యకర్తలు నన్ను భుజాల మీద మోసి గెలిపించి ఢిల్లీకి పంపారు. ప్రతీ బూత్‌లో ఒక్కో కార్యకర్త ఒక సైనికుడిలా పనిచేశారు. నాటి మల్కాజిగిరి గెలుపే నన్ను తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రిని చేసింది.."

– సీఎం రేవంత్



**హైదరాబాద్, కెరటం న్యూస్-మార్చి 21: :**

ఓ సామాన్యుడిని సీఎం స్థాయికి ఎదిగేలా చేసిన నది, బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ పతనానికి బీజం వేసినది మల్కాజిగిరి లోక్‌సభ నియోజక వర్గమేనని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఇటీవలి అసెంబ్లీ ఎన్నిక ల్లో మల్కాజిగిరి లోక్‌సభ పరిధిలో ఆశించిన స్థాయి లో కాంగ్రెస్ అభ్యర్థులు గెలవలేదని, ఇప్పటికైనా లోక్‌సభ స్థానంలో కాంగ్రెస్‌ను గెలిపించాలని పిలుపునిచ్చారు. గురువారం జూబ్లీహిల్స్‌లో కాంగ్రె స్ మల్కాజిగిరి లోక్‌సభ నియోజకవర్గ స్థాయి సన్నాహక సమావేశం జరిగింది. ఇందులో పార్టీ నాయకులను ఉద్దేశించి సీఎం రేవంత్ మాట్లాడారు. "లోక్‌సభ ఎన్ని కలు ప్రతిష్టాత్మకం. నా బలం, బలగం కార్యకర్తలే. మల్కాజిగిరిలో నేను ఎంపీగా మిగతా 2ల



## 400 సీట్లు దాటడమే టార్గెట్..

- అదే లక్ష్యంతో పనిచేస్తున్నాం: కిషన్ రెడ్డి

**హైదరాబాద్, కెరటం న్యూస్-మార్చి21:**

హైదరాబాద్ నగరంలోని బాగ్ అంబర్ పేట్ డివిజన్ లో కేంద్ర మంత్రి, తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలో లోక్ సభ ఎన్నికలకు నగారా మోగింది అని తెలిపారు. వచ్చే ఎన్నికలు దేశం కోసం జరిగే ఎన్నికలు.. నరేంద్రమోడీకి ఎంత మెజారిటీ వస్తదో నిర్దేశించే ఎన్నికలు.. ప్రస్తుతం దేశంలో భారతీయ జనతా పార్టీకి 302 స్థానాలు ఉన్నాయి.. వచ్చే ఎన్నికల్లో 370 సీట్లు వస్తాయని అంచనా వేస్తున్నారని ఆయన చెప్పారు. ఎన్డీయే కూటమికి 400 సీట్లు దాటాలనే లక్ష్యంతో పని చేస్తున్నాం.. దేశంలో గతంలో ఎన్నడూ లేని మెజారిటీని దేశ ప్రజలు నరేంద్రమోడీకి కట్టబెట్టపోతున్నారు.. దేశంలో మిగతా 2లో..



## కాంగ్రెస్‌ను ఇబ్బందిపెట్టడమే బీజేపీ టార్గెట్

- ఎన్నికల్లో అడ్డుకునేలా కుట్ర చర్యలు
- కాంగ్రెస్‌పై మోడీ కక్షసాధింపు చర్యలు
- ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసే దుర్మార్గం
- ఎన్నికల్లో కాంగ్రెస్ పాల్గొనకుండా చేసే యత్నం
- ఈసీకి తెలిపినా చర్యలు శూన్యం
- బిజెపి ఎన్నికల బాండ్లపై విచారించాలి
- మీడియా సమావేశంలో కాంగ్రెస్ అగ్రనేతల ఆగ్రహం

**న్యూఢిల్లీ, కెరటం న్యూస్-మార్చి21:**

లోక్‌సభ ఎన్నికలు దగ్గరపడుతున్న వేళ కాంగ్రెస్‌ను ఇబ్బందులకు గురి చేసేందుకు కాంగ్రెస్ ఖాతాలను స్తంభింప చేశారని, ప్రధాని మోడీ ఇందుకు బాధ్యుడని కాంగ్రెస్ తీవ్రంగా ఆరోపించింది. ఇలా చేయడం మిగతా 2లో..



## ఆ స్థానాలపై ఉత్కంఠ

- ఎటూ తేల్చుకోలేకపోతున్న గులాబీబాస్
- పోటీ చేసేందుకు పలువురు విముఖత
- అభ్యర్థుల ఎంపికపై తర్జనభర్జన..
- మెదక్ స్థానంలో హరీష్‌ను నిలిపే ఆలోచన

**హైదరాబాద్, కెరటం న్యూస్-మార్చి21:**

ఐదు లోక్‌సభ స్థానాల్లో అబ్యర్థుల ఎంపికలో బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ ఎటూ తేల్చుకోలేక పోతున్నారు. కొందరు పోటీకి విముఖంగా ఉండడం ఓ కారణంగా చెప్పుకోవాలి. ఈ క్రమంలో అబ్యర్థుల ఎంపిక ఆలస్యం అవుతోందని అంటున్నారు. లోక్‌సభ ఎన్నికలు దగ్గర పడుతుండటంతో ఆయా పార్టీ నేతలు తమ అభ్యర్థులను ఎంపిక చేసే పనిలో బిజీబిజీగా మిగతా 2లో..

## రైతులను ఆదుకుంటాం

- ఎకరాకు పదివేల పరిహారం చెల్లిస్తాం
- సాయం చేయని బిఆర్ఎస్ దుష్ప్రచారం
- పార్లమెంట్ ఎన్నికల తరవాత బిఆర్ఎస్ గల్లంతు
- మంత్రి జూపల్లి కృష్ణారావు వెల్లడి

2





## కాలేశ్వరం డిజైన్లపై ఎన్‌డీఎస్‌ఏ నిపుణుల కమిటీ ఆరా


- రెండో రోజూ ఇంజనీర్లతో భేటీ

**హైదరాబాద్, కెరటం న్యూస్-మార్చి21:**

నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ ఎన్‌డీఎస్‌ఏ నిపుణుల కమిటీ రెండో రోజు సెంట్రల్ డిజైన్ ఆర్గనైజేషన్ ఇంజినీర్లతో సమావేశమైంది. ఎర్రమంజిల్‌లోని జలసౌధలో చంద్రశేఖర్ అయ్యర్ కమిటీ ఇంజినీర్లతో విడివిడిగా చర్చలు జరిపింది. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన మిగతా 2లో..

## ఆపరేషన్ గరుడ..

2



- విశాఖ సీపోర్ట్‌లో 25వేల కేజీల డ్రగ్స్ స్వాధీనం

# ఆపరేషన్ గరుడ..

**విశాఖ, కెరటం న్యూస్-మార్చి21:** ఆపరేషన్ గరుడ'లో భాగంగా డ్రై ఈస్ట్‌తో మిక్స్ చేసిన దాదాపు 25వేల కేజీల డ్రగ్స్‌ను సీబీఐ స్వాధీనం చేసుకుంది. డ్రగ్స్‌ను కలిగి ఉన్న షిప్పింగ్ కంటైనర్‌ను అదుపులోకి తీసుకుని.. మొత్తం సరుకును సీజ్ చేసి, కేసు నమోదు చేశారు. "ఆపరేషన్ గరుడ"లో భాగంగా అంతర్జాతీయ స్థాయిలో వ్యవస్థీకృత డ్రగ్స్ కార్టెల్స్‌పై పోరాటంలో భాగంగా ఇంటర్‌పోల్ ద్వారా అందిన సమాచారంతో విశాఖ కస్టమ్స్ డిపార్ట్‌మెంట్ సహాయంతో విశాఖపట్నం ఓడరేవులోని షిప్పింగ్ కంటైనర్‌ను సీబీఐ అదుపులోకి తీసుకుంది. ఈ కంటైనర్‌ను భారతదేశంలోని విశాఖపట్నంలో డెలివరీ చేయడానికి "శాంటోస్ పోర్ట్, బ్రెజిల్" నుండి విశాఖపట్నం ఆధారిత ప్రైవేట్ కంపెనీ అయిన కన్సిగ్నీ పేరుతో బుక్ చేయబడింది. కంటైనర్‌లో 25,000 వేల కిలోల డ్రగ్స్ ఉన్నట్లు తెలిసింది. బ్రెజిల్ నుంచి విశాఖ తీరానికి ఈ కంటైనర్ వచ్చింది.అయితే, ప్రాథమిక పరీక్షలో, నార్కోటిక్స్ పదార్థాలను గుర్తించే యంత్రాంగాల ద్వారా, రవాణా చేయబడిన మెటీరియల్‌లో ఇన్‌యాక్టివ్ డ్రైడ్ ఈస్ట్‌తో కలిపిన నార్కోటిక్ డ్రగ్స్ ఉన్నట్లు తెలుస్తోంది. మొత్తం సరుకును స్వాధీనం చేసుకున్నారు. అడ్రస్ ఆధారంగా సీబీఐ కేసు నమోదు చేసింది. సాధారణంగా కట్టింగ్ ఏజెంట్లు అని పిలువబడే ఇతర పదార్థాలతో కలపడం ద్వారా మాదక ద్రవ్యాలను దిగుమతి చేసుకోవడంలో అంతర్జాతీయ నేర నెట్‌వర్క్ ప్రమేయాన్ని ఆపరేషన్ సూచిస్తుంది. గతంలో కూడా, ఇంటర్‌పోల్ ఇన్‌పుట్‌ల ఆధారంగా అంతర్జాతీయ స్థాయిలో మాదకద్రవ్యాల మహమ్మారిని ఎదుర్కోవడంలో తన నిబద్ధతను కొనసాగించడానికి సీబీఐ ఎన్‌డీపీఎస్ చట్టం కింద కార్యకలాపాలు నిర్వహించింది. నేరాలను నమోదు చేసింది.

# ఆ స్థానాలపై ఉత్కంఠ

(మొదటి పేజీ తరువాయి..)

ఉన్నాయి. మొత్తం 17 పార్లమెంటు స్థానాలకు గానూ పలువురు అభ్యర్థులను ఇప్పటికే ఆయా పార్టీలు ప్రకటించేశాయి. అధికారం కోల్పోయిన బీఆర్ఎస్ పార్టీ మాత్రం లోక్‌సభ ఎన్నికల్లో సత్తా చాటాలని తీవ్రంగా శ్రమిస్తోంది. ఇప్పటికే పార్టీ అధినేత కేసీఆర్ ఎంపీ అభ్యర్థుల జాబితాను ప్రకటించేశారు. అయితే ఐదు స్థానాలపై మాత్రం పార్టీలో సస్పెన్స్ కొనసాగుతోంది. మెదక్, సికింద్రాబాద్, నల్గొండ, భువనగిరి, హైదరాబాద్ స్థానాలు ఇంకా పెండింగ్‌లోనే ఉన్నాయి. ఈ ఐదు స్థానాలకు అభ్యర్థుల ప్రకటన కాస్త ఆలస్యం అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. పెండింగ్ స్థానాల అభ్యర్థుల కోసం కేసీఆర్ మల్లగుల్లాలు పడుతున్నట్లు తెలుస్తోంది. నేతలు పార్టీ వీడుతుండటం కూడా అభ్యర్థుల ఎంపిక తలనొప్పిగా మారింది. నల్గొండ నుంచి బరిలో నిలపడానికి మొదట గుత్తా అమిత్ రెడ్డి పేరును బీఆర్ఎస్ పరిశీలించింది. అయితే అమిత్ రెడ్డి పోటీకి నో చెప్పడంతో సైదిరెడ్డికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. సైదిరెడ్డి కూడా బీజేపీలోకి వెళ్లడంతో అభ్యర్థి కోసం గులాబీ బాస్ తర్జనభర్జన పడుతున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం నల్గొండ కోసం కంచర్ల కృష్ణారెడ్డి, కడారు అంజయ్య యాదవ్ పేర్లు పరిశీలనలో ఉన్నట్లు సమాచారం. అయితే బీఆర్ఎస్ అధినేత మాత్రం కంచర్ల కృష్ణారెడ్డి వైపే మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది. ఇక భువనగిరిలోనూ అదే పరిస్థితి నెలకొంది. భువనగిరి కోసం మొదట మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి పేరును బీఆర్ఎస్ పార్టీ దాదాపు ఖరారు చేసింది. కానీ పైళ్ల కాంగ్రెస్ వైపు చూస్తుండటంతో మరో అభ్యర్థి కోసం కేసీఆర్ కసరత్తు మొదలుపెట్టారు. ప్రస్తుతం భువనగిరి రేసులో మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్యగౌడ్, దూదిమెట్ల బాలరాజు ఉన్నారు. మరోవైపు సికింద్రాబాద్ నుంచి తలసాని సాయికిరణ్ పోటీకి విముఖత చూపడంతో మరో అభ్యర్థి కోసం బీఆర్ఎస్ అన్వేషణ సాగిస్తోంది. సికింద్రాబాద్ కోసం పద్మారావు, దాసోజు శ్రావణ్, రావుల శ్రీధర్ రెడ్డి పేర్లను కేసీఆర్ పరిశీలిస్తున్నారు. సికింద్రాబాద్ నుంచి పద్మారావును పోటీ చేసేందుకు బీఆర్ఎస్ ఒప్పిస్తున్నట్లు తెలుస్తోంది.

అటు మెదక్ అభ్యర్థిపైనా పీటముడి ఇంకా వీడలేదు. మొదట మెదక్ కోసం ఎమ్మెల్సీ వెంకట్రాంరెడ్డి పేరును కేసీఆర్ పరిశీలించారని సమాచారం. వెంకట్రామిరెడ్డి పోటీకి ఆసక్తి చూపకపోవడంతో ఒంటేరు ప్రతాపరెడ్డి పేరును అధినేత పరిశీలిస్తున్నారు. అలాగే హైదరాబాదులో పోటీ నామ మాత్రమే కావడంతో మిగిలిన నాలుగు స్థానాలపైనే ఉత్కంఠ కొనసాగుతోంది. ఒకటి, రెండు రోజుల్లోనే పెండింగ్ స్థానాలకు అభ్యర్థుల్ని ప్రకటించే అవకాశాలు కనిపిస్తున్నారు. కేసీఆర్ ఫామ్ హౌస్‌లో ఉండే అభ్యర్థుల ఎంపిక, ఎన్నికల ప్రచార వ్యూహాలను రచిస్తున్నారు. ఇకపోతే మెదక్ సీటు మరింత ప్రతిష్టాత్మకం కావడంతో ఇక్కడ గెలుపు గుర్రాలపై ఆలోచన చేస్తున్నారు. తెలంగాణ ఉద్యమానికి ముందు నుంచి బీఆర్ఎస్ ఇక్కడ గెలుస్తోంది. 2009లో టీఆర్ఎస్ నుంచి విజయశాంతి, 2014లో మెదక్ నుంచి కేసీఆర్ ఎంపీగా గెలిచారు. మళ్లీ ఉప ఎన్నికల్లోనూ, 2019 లోక్ సభ ఎన్నికల్లోనూ కొత్త ప్రభాకర్ రెడ్డి టీఆర్ఎస్ నుంచి ఎంపీగా గెలిచారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మెదక్ పార్లమెంట్ పరిధిలో ఉన్న ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఒక్క మెదక్ తప్ప..మిగతా ఆరు స్థానాల్లో బీఆర్ఎస్ విజయం సాధించింది. ఇక్కడ సిద్దిపేట నుంచి హరీశ్ రావు, గజ్వేల్ నుంచి కేసీఆర్, దుబ్బాక నుంచి కొత్త ప్రభాకర్ రెడ్డి భారీ మెజారిటీతో గెలిచారు. మెదక్‌లో బీఆర్ఎస్ కు మంచి పట్టు ఉన్నా ప్రస్తుతం లోక్ సభకు పోటీ చేసేందుకు ఎవర్ని బరిలోకి దింపాలనేదానిపై అధిష్టానం తర్జనభర్జనలో పడింది. లోక్‌సభ ఎన్నికల్లో ఖచ్చితంగా గెలుస్తామనుకుంటున్న స్థానాన్ని ఎలాగైనా వదులుకోవద్దని బీఆర్ఎస్ చూస్తోంది. కాంగ్రెస్ నుంచి నీలం మధు పేరు వినిపిస్తోంది. బీజేపీ నుంచి రఘునందన్ రావు బరిలో దిగారు. ఇక బీఆర్ఎస్ నుంచి మెదక్ లోక్‌సభకు తాజాగా హరీశ్ రావు లేదా కేసీఆర్ పోటీచేయాలని బీఆర్ఎస్ నేతలు కోరుతున్నారు. కీలక నేతలు బరిలో దిగితే ఖచ్చితంగా గెలుస్తామని ధీమా వ్యక్తం చేస్తున్నారు. అయితే హరీశ్ రావు మెదక్ నుంచి పోటీ చేస్తే పార్టీ క్యాడర్ లో జోష్ వస్తుందంటున్నారు. కేసీఆర్ కూడా హరీశ్ ను పోటీ చేసేందుకు మొగ్గుచూపిస్తున్నారని ప్రచారం జరుగుతోంది. ఎవ్వరూ కాదంటే మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి పేరును కూడా పరిశీలిస్తున్నారు. మొత్తంగా మిగిలిన ఐదు స్థానాల్లో గులాబీ బాస్ ఎవర్ని బరిలోకి దింపుతారో అన్న ఉత్కంఠ కలుగుతోంది. ఇక నాగర్‌కర్నూలులో మాత్రం ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పోటీ ఖాయమని అంటున్నారు.

# గడప గడపకూ గ్యారెంటీ

**- ఏ కష్టమొచ్చినా ఆదుకుంటాం...**

**- అండగా ఉంటాం..: పొంగులేటి సతీమణి మాధురి**

**కెరటం న్యూస్ ఖమ్మం రూరల్ :** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీ పథకాలు గడప గడపకూ అందుతాయని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సతీమణి పొంగులేటి మాధురి పేర్కొన్నారు. ఏ కష్టం వచ్చినా కాంగ్రెస్ పార్టీ పక్షాన ఆదుకుంటామని... ఆపదలోనూ తామంతా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఖమ్మం రూరల్ మండలంలోని గుర్రాలపాడు, తెల్దారుపల్లి, మద్దులపల్లి, పొన్నేకల్, తల్లంపాడు, కొండాపురం, చింతపల్లి, అరెకోడు తండా, అరెకొడు, అరెంపుల, బారుగుడెం, గొల్లగూడెం తదితర గ్రామాలను గురువారం ఆమె సందర్శించారు. పలు బాధిత కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు. చనిపోయిన బాధిత కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ పక్షాన న్యాయం చేకూర్చే బాధ్యత మంత్రి పొంగులేటి తీసుకుంటారని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కళ్లెం వెంకట్ రెడ్డి, మద్ది మల్లా రెడ్డి, నాగండ్ల శ్రీనివాసరావు, మద్ది కిషోర్ రెడ్డి, అజ్మీరా అశోక్, బండి జగదీష్, తమ్మినేని నవీన్, ఏనుగు వెంకట్ రెడ్డి, తిప్పిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, మద్ది వీరారెడ్డి, కర్లపూడి భద్రకాళి , ఏటుకూరి సుధాకర్, మెండె వెంకటేష్ యాదవ్, ముత్యం కృష్ణ రావు, నల్లపునేని కౌశిక్, అంజయ్య, గురు నారాయణ తదితరులు ఉన్నారు.

# సీఎం కేజ్రీవాల్ అరెస్ట్

(మొదటి పేజీ తరువాయి..)

ఆందోళనకు దిగారు. ఈడీకి వ్యతిరేకంగా నినాదాలు చేస్తున్నారు. ఈ పరిణామాలతో సీఎం ఇంటివద్ద భారీగా పోలీసులు మోహరించడంతో హైటెన్షన్ వాతావరణం నెలకొంది. లోక్‌సభ ఎన్నికలకు ముందు కేజ్రీవాల్ అరెస్టు పెద్ద కుట్రేనని ఆప్ ఎంపీ రాఘవ్ చద్దా అన్నారు. మద్యం పాలసీకి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో విచారణకు రావాలని ఇప్పటికే ఈడీ తొమ్మిది సార్లు సమన్లు ఇచ్చినా కేజ్రీవాల్ హాజరయ్యేందుకు నిరాకరించిన విషయం తెలిసిందే. మరోవైపు, ఈ కేసులో కేజ్రీవాల్‌కు ఢిల్లీ హైకోర్టులో గురువారం ఊరట లభించలేదు. అరెస్టు నుంచి మినహాయింపు ఇచ్చేందుకు ఉన్నత న్యాయస్థానం నిరాకరించింది. ప్రస్తుతం ఈ కేసు పురోగతి దృష్ట్యా ఇందులో తాము జోక్యం చేసుకోలేమని చెప్పిన గంటల వ్యవధిలోనే ఈడీ అధికారులు ఆయన ఇంటికి చేరుకుని అదుపులోకి తీసుకున్నారు.

**సుప్రీంకోర్టును ఆశ్రయించిన కేజ్రీవాల్..**

ఇదిలా ఉండగా.. ఈ అంశంపై కేజ్రీవాల్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. మద్యం విధానం కేసులో మధ్యంతర ఉపశమనం కల్పిస్తూ ఆదేశాలిచ్చేందుకు ఢిల్లీ హైకోర్టు నిరాకరించడాన్ని ఆయన లాయర్లు సర్వోన్నత న్యాయస్థానంలో సవాల్ చేశారు. ఈ అంశాన్ని అత్యవసర జాబితాలో చేర్చి గురువారం రాత్రి విచారణ జరిపించేలా లీగల్ టీమ్ అన్ని ప్రయత్నాలు చేసింది. అంతే ఈ పిటిషన్‌ను అత్యవసరంగా ఈ రోజు విచారించేందుకు నిరాకరించిన సుప్రీంకోర్టు.. శుక్రవారం విచారణకు తీసుకోనున్నట్లు తెలిపింది. కేజ్రీవాల్ ఇంటికి ఈడీ అధికారుల రాకపై ఢిల్లీ అసెంబ్లీ స్పీకర్ రాం నివాస్ గోయెల్ స్పందించారు. మనీశ్ సిసోదియాను అరెస్టు చేసినా ఇప్పటివరకు ఏమీ దొరకలేదన్న విషయం అందరికీ తెలిసిందేనన్నారు. ఎన్నికలకు ముందు కేజ్రీవాల్ గొంతు అణిచివేసేందుకే ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని విమర్శించారు.

# కాంగ్రెస్‌ను ఇబ్బందిపెట్టడమే బీజేపీ టార్గెట్

(మొదటి పేజీ తరువాయి..)

వల్ల కాంగ్రెస్‌పై కక్షసాధింపు చర్యలకు దిగారని మండిపడింది. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, జైరామ్ రమేశ్ తదితరులు గురువారం ప్రత్యేక మీడియా సమావేశం నిర్వహించారు. కాంగ్రెస్ బ్యాంకు ఖాతాల ఫ్రీజ్, ఎన్నికల బాండ్ల అంశాలపై నేతలు మాట్లాడారు. ఈ సందర్భంగా కేంద్రంలోని ఎన్డీయే సర్కారుపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. తమ పార్టీని దెబ్బతీసేందుకే ప్రధాని మోదీ తీవ్ర చర్యలకు పాల్పడుతున్నారని వీరంతా మండిపడ్డారు. ఎన్నికల వేళ డబ్బులేకపోవడంతో ప్రచారం చేసులేకపోతున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీపై ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి పాల్పడుతున్న నేరపూరిత చర్య ఇదని మండిపడ్డారు. మా బ్యాంకు ఖాతాలను ఫ్రీజ్ చేశారు. ఈ రోజుల్లో అకౌంట్లు పనిచేయకపోతే పరిస్థితి ఎలా ఉంటుందో మీకు తెలుసు. ఎలాంటి లావాదేవీలు చేయలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. కాంగ్రెస్ బ్యాంకు ఖాతాల ఫ్రీజ్ చేయడంపై కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు ఖర్గేతో పాటు.. ఆ పార్టీ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీలు మండిపడ్డారు. బీజేపీ అప్రజాస్వామిక విధానాలను అవలంబిస్తోందన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు తమ పార్టీకే కాదని మొత్తం ప్రజాస్వామ్యానికే ప్రమాదకరమన్నారు. ప్రజలు పార్టీ కోసం ఇచ్చిన విరాళాలను వాడుకోకుండా చేయడం అప్రజాస్వామికమన్నారు. ఎన్నికల వేళ ప్రచారం కోసం ప్రకటనలు ఇవ్వలేక పోతున్నాం. మా నేతలను ఎక్కడికీ పంపించలేక పోతున్నాం. విమాన ప్రయాణాలు పక్కనబెట్టండి.. కనీసం రైలు టికెట్లు కొనడానికీ మా వద్ద డబ్బుల్లేవ్ అని రాహుల్ గాంధీ తెలిపారు. ఇది కేవలం కాంగ్రెస్ పార్టీ ఖాతాలను ఫ్రీజ్ చేయడం కాదని, భారత ప్రజాస్వామ్యాన్ని అడ్డుకోవడమని ఆయన దుయ్యబట్టారు. ఈ రోజు దేశంలో ప్రజాస్వామ్యం అనేదే లేకుండా పోయింది. అది అబద్ధంగా మారింది. దేశంలో 20శాతం ఓటర్లు మాకు మద్దతుగా ఉన్నారు. కానీ మేం రెండు రూపాయలు కూడా చెల్లించలేక పోతున్నాం. ఎన్నికల్లో పోరాడకుండా మా సామర్థ్యాన్ని అడ్డుకుంటున్నారు. దీనిపై ఈసీకి ఫిర్యాదు చేసినా ఎలాంటి చర్యలు చేపట్టలేదని కేంద్రంపై రాహుల్ మండిపడ్డారు. దేశంలో ప్రజాస్వామ్యమే లేదన్నారు. బ్యాంకు ఖాతాలు ఫ్రీజ్ చేస్తే ఎన్నికల్లో ఎలా పోటీ చేయగలమన్నారు. ఎవరిదైనా బ్యాక్ అకౌంట్ మూసివేసినా, ఏటీఎం కార్డు పని చేయకుండా చేస్తే జీవించగలరా.. ప్రస్తుతం తాము ఎన్నికల్లో ప్రచారం చేసే పరిస్థితి లేకుండా బీజేపీ కుట్రకు పాల్పడిందన్నారు. ఎన్నికలకు 2 నెలల ముందు ఇలా చేయడం వల్ల కాంగ్రెస్‌ను ఎన్నికల్లో పోటీ చేయనివ్వకూడదనేదే బీజేపీ ఉద్దేశంగా కనిపిస్తోందని రాహుల్ ఆరోపించారు.

అంతకుముందు సోనియా గాంధీ మాట్లాడుతూ ప్రధానిపై విమర్శలు గుప్పించారు. మా బ్యాంకు ఖాతాల్లోని డబ్బులను బలవంతంగా లాగేసుకుంటున్నారు. కాంగ్రెస్‌ను ఆర్థికంగా దెబ్బతీసేందుకు ప్రధాని మోదీ వ్యవస్థీకృతంగా ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారు. ఓవైపు ఎన్నికల బాండ్ల వ్యవహారం.. మరోవైపు దేశంలోని ప్రధాన ప్రతిపక్షం ఆర్థిక లావాదేవీలపై దాడి జరుగుతోంది. ఇన్ని సవాళ్ల నడుమ ఎన్నికల్లో మేం సమర్థంగా ప్రచారం చేసేందుకు ప్రయత్నిస్తున్నాం అని ఆమె అన్నారు. ఎలక్టోరల్ బాండ్లు తీవ్రమైన అంశమని కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ తెలిపారు. కేంద్రం తీరును తీవ్రంగా ఖండిస్తున్నామని, కాంగ్రెస్‌ను ఆర్థికంగా ఇబ్బందులు పెట్టే కుట్ర కనిపిస్తోందని, కేంద్రం తీరు సరిగా లేదని, కాంగ్రెస్ అకౌంట్లపై ఫ్రీజ్ తొలగించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్‌ను బలహీనపరిచే కుట్ర చేస్తున్నారని, కాంగ్రెస్ అకౌంట్లపై ముప్పేట దాడి జరుగుతోందని, అకౌంట్లను ఫ్రీజ్ చేయడమనేది దారుణమైన విషయమని సోనియా గాంధీ మండిపడ్డారు. నిధుల పేరుతో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని సోనియా ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీకి వచ్చిన ఎలక్టోరల్ బాండ్లపై దర్యాప్తు సంస్థలు విచారణ చేపట్టాలని కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ డిమాండ్ చేశారు. ఎలక్టోరల్ బాండ్స్ ద్వారా బీజేపీకి 56 శాతం నిధులు వస్తే.. కాంగ్రెస్‌కు 11 శాతం ఫండ్స్ మాత్రమే వచ్చాయన్నారు. బీజేపీకి రూ.వేల కోట్ల ఎలక్టోరల్ బాండ్లు ఎలా వచ్చాయని ఆమె ప్రశ్నించారు. ఎలక్టోరల్ బాండ్‌ల వల్ల బీజేపీ భారీగా లాభపడిందన్నారు. తాము ప్రజల నుంచి న్యాయబద్ధంగా సేకరించిన నిధులను ఐటీ ఫ్రీజ్ చేయడాన్ని ఖండిస్తున్నామన్నారు. అధికార పక్షం అప్రజాస్వామికంగా వ్యవహరిస్తోందని.. దేశ చరిత్రలో ఎప్పుడూ ఇలా జరగలేదని మండిపడ్డారు. ఎలక్టోరల్ బాండ్ల విషయంలో జరుగుతున్న పరిణామాలు అసాధారణమైనవని, అప్రజాస్వామికమైనవని సోనియా అభిప్రాయపడ్డారు. కాంగ్రెస్ ను ఆర్థికంగా ఇబ్బంది పెట్టే కుట్ర జరుగుతుందని సోనియా గాంధీ ఆరోపించారు. కేంద్రం తీరు సరిగ్గా లేదన్న ఆమె.. కాంగ్రెస్ అకౌంట్లపై ఫ్రీజ్ తొలిగించాలని కోరారు. కేంద్రం తీరును తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీని బలహీన పరిచే కుట్రలు జరుగుతున్నా యని చెప్పారు. నిధుల పేరుతో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని సోనియా ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా మల్లికార్జున్ ఖర్గే మాట్లాడుతూ.. లోక్‌సభ ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా జరగాలంటే తమ బ్యాంకు ఖాతాలను అన్‌ఫ్రీజ్ చేయాలని కోరారు. అభ్యర్థులకు ఇచ్చేందుకు డబ్బు లేదన్నారు. సమయం చూసి కాంగ్రెస్‌ను దెబ్బ తీస్తున్నారని దుయ్యబట్టారు. ఎలక్టోరల్ బాండ్ల ద్వారా ఎవరు లబ్ది పొందారో దేశం మొత్తానికి తెలుసని మరో కాంగ్రెస్ నేత అజయ్ మాకెన్ ఆరోపించారు. ఇది అత్యంత తీవ్రమైన అంశమని అన్నారు. మోదీ ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీని టార్గెట్ చేసిందని ఆరోపించారు. అధికార పార్టీ వైఖరి ఎంతో ప్రమాదకరమని అన్నారు. బీజేపీ వేల కోట్ల రూపాయిలు విరాళాలుగా తీసుకుని.. కేవలం మా బ్యాంకు ఖాతాలను ఎందుకు స్తంభింపజేసిందని ఆయన ప్రశ్నించారు. ప్రజాస్వామ్య విలువలు, ఆదర్శాలకు భారత్ పేరు గాంచిందని అన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాలతో ఎలక్టోరల్ బాండ్లకు సంబంధించిన విషయం ప్రజలకు తెలిసిందన్నారు. ప్రజాస్వామ్య దేశంలో నిష్పక్షపాతమైన ఎన్నికలు తప్పనిసరన్నారు. ప్రతి ఒక్కరికీ సమానమైన అవకాశాలు ఉండాలని ఖర్గే పేర్కొన్నారు. మోదీ పాలనలో భారతదేశ ప్రతిష్ట దిగజారుతోందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఖాతాలను సీజ్ చేయడం ద్వారా ఎన్నికల్లో పోటీకి సంబంధించి ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి ఏర్పడింద న్నారు. ఓ రాజకీయ పార్టీ ఎన్నికల్లో పోటీ చేయకుండా అడ్డంకులు సృష్టించడం సరికాదని.. ఖర్గే అభిప్రాయపడ్డారు. ఎక్కడ చూసినా బీజేపీ ప్రకటనలే కనిపిస్తు న్నాయి. తమ బ్యాంకు ఖాతాలు స్తంభిపజేయడం వెనుక రాజకీయ కుట్ర ఉందని ఆయన ఆరోపించారు. కేంద్ర మాజీ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నేత అజయ్ మాకెన్ మాట్లాడుతూ.. ప్రస్తుతం తాము ప్రచారం చేసుకోలేకపోతున్నామన్నారు. పోస్టర్లు వేయించడానికి వీలులేని పరిస్థితులను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కల్పిస్తోందని విమర్శించారు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలంటే ప్రజలకు తమకు మద్దతు ఇవ్వాలని అజయ్ మాకెన్ కోరారు. బీజేపీతో సహా ఏ రాజకీయ పార్టీ ఆదాయపు పన్ను చెల్లించనప్పటికీ, కాంగ్రెస్ పార్టీకి చెందిన 11 బ్యాంకు ఖాతాలను ఎందుకు ఫ్రీజ్ చేశారని ఆయన ప్రశ్నించారు.

## 400 సీట్లు దాటడమే
# టార్గెట్..

(మొదటి పేజీ తరువాయి..)

శాంతి భద్రతలు కాపాడటం కోసం.. దేశంలో సుస్థిరమైన ప్రభుత్వం ఏర్పాటు చేయడం కోసం నరేంద్రమోడీ నాయకత్వంలో నీతివంతమైన ప్రభుత్వం మళ్లీ రావాలని అన్ని వర్గాల ప్రజలు కోరుకుంటున్నారు అని కిషన్ రెడ్డి అన్నారు.దేశ గౌరవాన్ని పెంచాలంటే.. పేద ప్రజలకు సంక్షేమం అందాలంటే.. దేశంలో మౌలిక వసతులు ఏర్పాటు చేయాలంటే మోడీనే మళ్లీ రావాలని 140 కోట్ల మంది ప్రజలు ఆకాంక్షిస్తున్నారు అంటూ కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వెల్లడించారు. ప్రపంచ దేశాల ముందు దేశ గౌరవాన్ని పెంచిన వ్యక్తి నరేంద్రమోడీనే.. నరేంద్ర మోడీ గత తొమ్మిదిన్నర సంవత్సరాలుగా ఒక్క రోజు సెలవు తీసుకోకుండా దేశం కోసం ప్రధాన మంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు అని చెప్పుకొచ్చారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు ఆశీర్వదించి 17కు 17 సీట్లు గెలిపించి.. దేశంలో మూడవసారి ప్రధాన మంత్రిగా నరేంద్ర మోడీ నాయకత్వంలో ఏర్పడబోయే ప్రభుత్వంలో భాగస్వామ్యులు చేయాలని కోరుతున్నాను అని తెలంగాణ బీజేపీ చీఫ్ కిషన్ రెడ్డి తెలిపారు.

## కాళేశ్వరం డిజైన్లపై ఎన్‌డీఎస్‌ఏ
# నిపుణుల కమిటీ ఆరా

(మొదటి పేజీ తరువాయి..)

మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీ డిజైన్ల వివరాలపై ఆరా తీస్తోంది. వాటిని రూపొందించిన సెంట్రల్ డిజైన్ ఆర్గనైజేషన్ ఇంజినీర్లతో ఇప్పటికే బుధవారం సమావేశమైంది. గురువారం కూడా ఈ భేటీ కొనసాగింది. ప్రాజెక్టు నిర్మాణంలో బాధ్యులైన ఇంజినీర్లతో విడివిడిగా సమావేశమవుతున్న చంద్రశేఖర్ అయ్యర్, సభ్యులు.. డిజైన్లకు సంబంధించిన వివరాలు తీసుకున్నారు. ఆనకట్టల నిర్వహణ బాధ్యతలు చూసే ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ విభాగం నుంచి కమిటీ సమగ్ర వివరాలు కోరింది. 2019లో సమస్యలు ఉత్పన్నమైనప్పటి నుంచి తీసుకున్న చర్యలు, చేపట్టిన తనిఖీల వివరాలు ఇవ్వాలని స్పష్టం చేసింది. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ఆనకట్టల నిర్మాణ పనులు చేసిన గుత్తేదార్ల ప్రతినిధులతోనూ నేడు సమావేశం కానుంది.

# అగ్నిబాన్ మిషన్ ప్రయోగం వాయిదా

**శ్రీహరికోట-మార్చి21:** అగ్నిబాన్ మిషన్ ప్రయోగం వాయిదా పడింది. దేశంలోనే ప్రైవేట్ రంగంలో రెండో రాకెట్ ప్రయోగానికి శ్రీహరికోటలోని షార్ సిద్ధమైంది. అయితే టెక్నికల్ సమస్యతో ఈ ప్రయోగానికి ఇబ్బందులు తలెత్తాయి. దీంతో ఈ ప్రయోగాన్ని వాయిదా పడింది. మార్చి 22న తిరుపతి జిల్లా శ్రీహరికోటలోని షార్ నుంచి ఈ ప్రయోగం జరగనుంది. అయితే సాంకేతిక సమస్యలతో ఈ ప్రయోగం వాయిదా పడింది. లాంచింగ్ డేట్ త్వరలోనే ప్రకటిస్తామని పేర్కొంది. షెడ్యూల్ ప్రకారం మార్చి 22న జరగాల్సి ఉంది. స్పేస్ స్టార్టప్ సంస్థ అగ్నికుల్ కాస్మోస్ ప్రైవేట్ లిమిటెడ్ తన మొదటి రాకెట్ అగ్నిబాన్‌ను సిద్ధం చేసింది. 3డీ ప్రింటింగ్ విధానంలో రూపొందించిన ఇంజిన్‌ను ఈ రాకెట్‌కు అమర్చారు. అగ్నికుల్ కాస్మోస, మద్రాసు ఐఐటీ స్పేస్ టెక్నాలజీ స్టార్టప్ తరపున సబ్ ఆర్బిటల్ రాకెట్‌ను రూపొందించి షార్ నుంచి ప్రయోగించేందుకు ఏర్పాట్లు చేస్తుకున్నారు. ప్రస్తుతం ప్రయోగ వేదిక రాకెట్‌కు పలు తనిఖీలు కూడా చేశారు.

# రైతులను ఆదుకుంటాం

**నిజామాబాద్, కెరటం న్యూస్-మార్చి21:** పంట నష్టం జరిగిన రైతులకు ఎకరానికి రాష్ట్ర ప్రభుత్వం రూ. 10 వేలు ఆర్థిక సాయం చేయాలని నిర్ణయించినట్లు లో మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంత్రి జూపల్లి కృష్ణారావు మీడియాతో మాట్లాడారు.ఇటీవల కురిసిన అకాల వర్షాలతో తెలంగాణలో పలు జిల్లాల్లో రైతులకు పంట నష్టం జరిగింది. అయితే ప్రభుత్వం రైతులను పట్టించుకోవడం లేదని బీఆర్ఎస్ నేతలు విమర్శిస్తున్న సమయంలో మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నదాతలకు శుభవార్త చెప్పారు. 'ఉల్టా చోర్ కొత్వాల్ కు డాంటే అన్నట్లు బీఆర్ఎస్ నాయకుల తీరు ఉంది. ప్రభుత్వం ఏర్పాటైన వారం గడువక ముందే ఇది అమలు చేయలేదు అని అధికార కాంక్షతో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బద్నాం చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గల్లంతు అవుతుంది. ఒక్క సీట్ నెగ్గడం గగనమే. త్వరలో బీఆర్ఎస్ పార్టీ మూతపడుతుంది. ఇప్పటికే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎంపీలు, మాజీ ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున కాంగ్రెస్ లో చేరుతున్నారు. ఇటీవల కురిసిన అకాల వర్షానికి పంటలు దెబ్బతిని రైతన్నలు నష్టపోయారు. నష్టం జరిగిన రైతులందరికీ పరిహారం చెల్లించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని జూపల్లి వివరించారు. రైతులు ఎవరు కూడా నిరాశ నిస్పృహలకు గురికావద్దు. పంట నష్టంపై సర్వే చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. రైతన్నల ఆత్మస్థైర్యం దెబ్బతినొద్దని కాంగ్రెస్ ప్రభుత్వం భావిస్తోంది. అందుకే పంట నష్టం జరిగిన రైతులకు ఎకరానికి రూ. 10 వేలు ఆర్థిక సాయం అందించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. రైతుల సంక్షేమం కోసం పంటల బీమా పథకాన్ని పునరుద్ధరిస్తున్నామని' మంత్రి జూపల్లి కృష్ణారావు వివరించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం అకాల వర్షాలు, వరదలు వచ్చినా, కరువు వచ్చి పంటలు దెబ్బతిన్న గత పదేళ్లలో పంట నష్టం కింద సాయం చేయలేదని.. కనీసం పంట నష్టంపై నివేదికలు కూడా తెప్పించలేదన్నారు జూపల్లి కృష్ణారావు. రైతు భరోసా పథకం ద్వారా 3.5 ఎకరాల లోపు ఉన్న రైతులకు ఇప్పటికే రూ. 4,295 కోట్లు జమ చేశామన్నారు. 69.86 లక్షల రైతులకు గాను 58.66 లక్షల మంది రైతులకు రైతు భరోసా చెల్లించారు. మిగిలిన రైతులకు వారం రోజుల్లో వారి ఖాతాల్లో నగదు జమ చేయనున్నట్లు చెప్పారు. రైతుల సమస్యలు తీరుస్తూనే, మూడు నెలల స్వల్ప కాలంలోనే ఆరు గ్యారంటీలను అమలు చేస్తోంది కాంగ్రెస్ ప్రభుత్వం. ఒకటో తారీకునే ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు చెల్లిస్తున్నాం. 30 వేల ఉద్యోగాలను భర్తీ చేశాం అన్నారు. ధనిక రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చి 8 లక్షల కోట్ల అప్పులు మిగిల్చింది బీఆర్ఎస్ ప్రభుత్వం. కాంగ్రెస్ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చే నాటికి తెలంగాణ ఆర్థిక పరిస్థితి దయనీయంగా ఉందన్నారు. అధిక వడ్డీ భారమైన ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ, ప్రజా సంక్షేమ పాలనను అందిస్తున్నామని మంత్రి జూపల్లి పేర్కొన్నారు.

# మల్కాజిగిరిలో కాంగ్రెస్ జెండా ఎగరాలి

(మొదటి పేజీ తరువాయి..)

పోటీ చేసినప్పుడు కొం దరు నాయకులు అమ్ముడుపో యి నా, కార్యకర్తలు నన్ను భుజాల మీద మోసి గెలిపించి ఢిల్లీకి పంపారు. ప్రతీ బూత్‌లో ఒక్కో కార్యకర్త ఒక సైనికుడిలా పనిచేశారు. నాటి మల్కాజిగిరి గెలుపే నన్ను తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రిని చేసింది.." అని పేర్కొన్నారు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్ర మంతా కాంగ్రెస్ తుఫాను వచ్చినా మల్కాజిగిరి లోక్‌సభ స్థానం పరిధిలో ఆశించిన స్థాయిలో ఫలితాలు రాలేదన్నారు. ఇక్కడి ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో కనీసం నాలుగు గెలిస్తే అభివృద్ధి చేసేందుకు అవకాశం ఉండేదని పేర్కొ న్నారు. అందుకే మల్కాజిగిరి లోక్‌సభ స్థానంలో కాంగ్రెస్ జెండా ఎగరాలని పిలుపునిచ్చారు. కంటోన్మెంట్ ఉప ఎన్నికలోనూ కాంగ్రెస్ విజయం సాధించేలా పార్టీ యం త్రాంగం కృషి చేయాలని కోరారు. హైలీ పండు గలోగా అధిష్టానం అభ్యర్థులను ప్రకటిస్తుందని, కష్ట పడిన వారిని ప్రభుత్వంలో భాగస్వాములను చేసే బాధ్య త తనదని చెప్పారు. పార్టీకి బలమైన నాయకత్వం ఉం దని, సమన్వయంతో ముందుకెళితే విజయం సాధి స్తామని దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో పార్టీ నేతలు మధుయాష్కీ గౌడ్, ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి, సునీతారెడ్డి, సుధీర్‌రెడ్డి, మైనంపల్లి హన్మంతరావు తదితరులు పాల్గొన్నారు.

### రాబోయే ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా

# జాగ్రత్తలు తీసుకోవాలి : ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్

**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సరిహద్దు పోలీస్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమన్వయ సమావేశంలో పాల్గొన్న జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్**

**కెరటం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం**
రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు పటిష్టమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ తెలిపారు.ఇందులో భాగంగానే ఈ రోజు జిల్లాతో సరిహద్దు కలిగి ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏలూరు జిల్లా పోలీస్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమన్వయ సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ కార్యాలయం నుండి ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ గారితో పాటు ఏలూరు జిల్లా ఎస్పీ మేరీ ప్రశాంతి ఐపీఎస్ కూడా పాల్గొన్నారు.ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున జిల్లాల సరిహద్దుల్లో ఏర్పాటు చేసిన చెక్ పోస్టుల వద్ద అధికారుల సమన్వయం పాటిస్తూ ఎప్పటికప్పుడు పకడ్బందీ చర్యలు చేపట్టేలా ఈ సమావేశంలో చర్చించారు.ఎన్నికల్లో అక్రమంగా నగదు మద్యం సరఫరాను నిరోధించేందుకు 12 ఇంటర్ స్టేట్ బోర్డర్ చెక్ పోస్ట్ లను,10 ఇంటర్ డిస్ట్రిక్ట్ బోర్డర్ చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు.చెక్ పోస్ట్ ల వద్ద విధులు నిర్వర్తించే అధికారులు మరియు సిబ్బంది అప్రమత్తంగా ఉండి 24/7 వాహన తనిఖీలు నిర్వహించాలని సూచించారు.ఎన్నికలు సజావుగా జరిగేందుకు ఎన్నికల సంఘం అధికారులు చేపడుతున్న అన్ని చర్యలను నిశితంగా పరిశీలిస్తుందని ఈ సందర్భంగా తెలియజేశారు.సరైన ఆధారాలు లేకుండా ఎవరైనా నగదు మరియు మద్యాన్ని అక్రమంగా సరఫరా చేస్తూ పట్టుబడితే వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా ఎస్పీ తెలియజేసారు. ఈ సమావేశంలో పాల్వంచ డిఎస్పీ,జంగారెడ్డిగూడెం డిఎస్పీ మరియు పోలవరం డిఎస్పీ మరియు



సరిహద్దు పోలీస్ స్టేషన్ల సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

# ధాన్యంకొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంబించాలి

**సిపిఐ(ఎం) జిల్లా నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు డిమాండ్**

**కెరటం న్యూస్- నేలకొండపల్లి 21**
నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ పరిధిలో ప్రభుత్వం తక్షణమే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి రైతులు పండించిన ధాన్యానికి తగిన మద్దతు ధర చెల్లించాలని సిపిఎం జిల్లా నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. గురువారం స్థానిక సిపిఎం కార్యాలయం రావెళ్ల సత్యనారాయణ భవనంలో రచ్చ నరసింహారావు అధ్యక్షతన పార్టీ మండల కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టించి అనేక వ్యయ ప్రయాసల కోర్చి పంటలు పండిస్తే మద్దతు ధరకు అమ్ముకునేందుకు కొనుగోలు కేంద్రాలు



లేకపోవడంతో గత్యంతరం లేక రైతులు దళారులకు తెగనమ్మి మోసపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకవైపు తీవ్ర వర్షాభావ పరిస్థితులు, ప్రతి నీటి బొట్టును ఒడిసిపట్టి రాత్రింబవళ్లు కష్టపడి పొలాల వద్దే పడిగాపులు కాస్తూ పంటలు పండించినా మద్దతు ధరకు ధాన్యాన్ని అమ్ముకునేందుకు ప్రభుత్వం సకాలంలో స్పందించకపోవడం దారుణమన్నారు. ఇదే అదునుగా భావించిన రైస్ మిల్లర్లు, దళారులంతా కుమ్మక్కై రైతుల బలహీనతలను ఆసరా చేసుకుని అందిన కాడికి దండుకుంటున్నారని మండిపడ్డారు. ధాన్యానికి మొన్నటి వరకు క్వింటాకు రూ. 2550 చెల్లించి కొనుగోలు చేసిన మిల్లర్లు నేడు రూ. 2000 నుండి రూ. 2200 లకు మాత్రమే కొనుగోలు చేయడం రైతులను దగా చేయడమేనని విమర్శించారు. ఈ విషయంలో ప్రభుత్వం, సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి దళారులు దోపిడీ మిల్లర్లు చేస్తున్న మోసాలను అరికట్టి కొనుగోలు కేంద్రాల ద్వారా రైతులకు తగిన మద్దతు ధర చెల్లించాలని డిమాండ్ చేశారు. లేనియెడల రైతులందరిని సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళనకు పూనుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కె.వి రామిరెడ్డి, కట్టెకోల వెంకటేశ్వర్లు. బెల్లం లక్ష్మి. దుగ్గి వెంకటేశ్వర్లు. ఏటుకూరి రామారావు, సామల మల్లికార్జునరావు మందడపు ప్రకాష్ రావు రావు. కందరబోయిన నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ ఉద్యోగుల ప్రావిడెంట్

# ఫండ్ హయ్యార్ పెన్షన్ కోసం

- **డిమాండ్ నోటీసులు అందుకున్న వారి ఇబ్బందులను పరిష్కరంచండి.**
- **ఆర్టీసీ ఎండికి మెమోరాండం ద్వారా ఎస్ డబ్ల్యూ ఎఫ్ విజ్ఞప్తి**

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**
తెలంగాణ ఆర్టీసీ కార్మికులు అనేక నెలల ఎదురుచూపులు, ఆందోళనలు,విజ్ఞప్తుల అనంతరం టిఎస్ ఆర్టీసి కార్మికులు / ఉద్యోగులకు కూడ ప్రావిడెంట్ ఫండ్(పిఎఫ్) హయ్యర్ పెన్షన్ కు సంబంధించిన డిమాండు నోటీసులను అందుకోవడం ప్రారంభం అయ్యిందని.ఈ క్రమం కొనసాగేలాగా చూడాలని హయ్యర్ పెన్షన్ డిమాండ్ నోటీసులు అందుకున్న వారి ఇబ్బందులను తొలగించేలా చూడాలని తెలంగాణ ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ కు ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (సిఐటియు అనుబంధం) రాష్ట్ర అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు వీరాంజనేయులు,వజ్రాల శ్రీనివాసరావు లు మెమోరాండం ద్వారా విజ్ఞప్తి చేశారు.గురువారం మధ్యాహ్నం స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు వీరాంజనేయులు, శ్రీనివాసరావులు ఒక ప్రకటన విడుదల చేస్తూ ఆర్టీసీ కార్మికులు అనేక ఆర్థిక ఇబ్బందులు పడుతూ తమ కుటుంబ అవసరాల కోసం కరోనా సమయంలో ప్రత్యేకంగా ఆర్టీసీ కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ (సిసిఎస్) నుండి ఋణ ధరఖాస్తులు,మెంబర్ షిప్ సీజింగ్(క్లోసింగ్) వంటివి పెట్టుకున్నా డబ్బులు రాని స్థితిలో,భవిష్యనిధి (పి.ఎఫ్) సంస్థ నుండి డబ్బుల ఉపసంహరణ చేయకతప్పని స్థితిలోకి నెట్టబడ్డారని,హయ్యర్ పెన్షన్ కోసం చెల్లించాల్సిన డిమాండు నోటీసులు అందుకున్న వారి కి డిమాండు నోటీసులో చెల్లించాల్సి వచ్చిన మొత్తం వారి ప్రావిడెంట్ ఫండ్ ఖాతాలో నిల్వలేని పరిస్థితిని ఎదుర్కొంటున్నారని వీరాంజనేయులు,శ్రీనివాసరావు లు పేర్కొన్నారు.ఆర్టీసీ కార్మికుల ప్రావిడెంట్ ఫండ్ అకౌంటులో యజమాని వాటాలో సరిపోయినంత నిల్వ వుంటేనే హయ్యర్ ఫెన్షన్ కోసం పి.ఎఫ్ ట్రస్టు చెల్లిస్తుందని,అలా లేనిపక్షంలో కార్మికుడే ఆ డబ్బును జమ చేయాల్సి వుంటుందని అంటున్నారని,దీనివలన కార్మికుడు తప్పని పరిస్థితిలో ప్రైవేటు అప్పులకు వెళ్ళాల్సి వస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు.ఆర్టీసి ఉద్యోగులు అలా అప్పు పొందడం కూడా చాలా కష్టంగా వుందని వారు పేర్కొన్నారు.ఎపిఎస్ ఆర్టీసి,టిఎస్ ఆర్టీసి కార్మికులు అందరూ కూడా ఒకే ఉమ్మడి ఖాతాలో ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ (ఇ.పి.ఎఫ్.ఓ) నందు వున్నారని.ఎపిఎస్ ఆర్టీసిలో ఇదే పరిస్థితి ఎదుర్కొంటున్న కార్మికులకు వారి ఖాతాలో వున్న మొత్తానికి తోడు ఎంత చెల్లించాల్సి వుంటుందో అంత ఎ.పి.ఎస్ ఆర్టీసి పి.ఎఫ్ ట్రస్ట్ ఖాతాలో జమ చేయించుకొని,మొత్తం అమౌంటును ఇ.పి.ఎఫ్.ఓ కు పి.ఎఫ్ ట్రస్ట్ ద్వారానే ట్రాన్సుర్ చేస్తున్నారని తెలుస్తున్నదన్నారు.కావున టి.ఎస్. ఆర్టీసిలో కూడా డిమాండు నోటీసులో చూపించిన మొత్తాలకు సరిపోయనన్ని డబ్బులు నిల్వలేని వారి విషయంలో ఎ.పి.యస్ ఆర్టీసీ లో అనుసరిస్తున్న పద్ధతిని అనుసరించేలా ఉత్తర్వులు ఇప్పించి,కార్మికులకు అన్యాయం జరగకుండా చూడవలసిందిగా స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు వీరాంజనేయులు,శ్రీనివాసరావు లు ఆర్టీసీ యాజమాన్యానికి విజ్ఞప్తి చేశారు.

# క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమం

**కెరటం న్యూస్ ఖమ్మం**
క్యాన్సర్ మీద అవగాహన గురించి ప్రముఖ క్యాన్సర్ స్పెషలిస్ట్ మరియు హెమటాలజిస్ట్ డాక్టర్ కంచర్ల హరీష్ ,యశోద హాస్పిటల్ మేనేజర్ శ్రీనాథ్ ఖమ్మం స్థానిక ప్రెస్ క్లబ్ నందు విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ క్యాన్సర్ వస్తే దాన్ని ఎలా నివారించాలి అని మరియు క్యాన్సర్ కి సంబంధించి ఎలాంటి సదుపాయాలు ,చికిత్స విధానాలు అందుబాటులో ఉన్నాయో వారు వివరించారు .క్యాన్సర్ అనేది ఒక నయం కాని జబ్బు అని ,దానిని ఎదుర్కోవటం కష్టమని చాలా మందికి అపోహ ఉన్నదని కానీ ఇప్పుడు ప్రతి దానికి ఆధునికంగా కీమోథెరపీ తో పాటు టార్గెటెడ్ థెరపీ ,ఇమ్యునోథెరపీ లాంటి నూతన వైద్య విధానాలు కనిపెట్టారని ఎటువంటి సైడ్ ఎఫెక్ట్స్ లేకుండా వైద్యం అందుబాటులో ఉన్నదని ప్రముఖ వైద్యులు తెలిపారు. క్యాన్సర్ రాకుండా ఏమి చేయవచ్చు అని కూడా వారు తెలియజేయడం జరిగింది. ముందుగా చిన్నచిన్న టెస్టుల ద్వారా ప్రాథమిక దశలోనే కాన్సర్ గుర్తించవచ్చని వారు తెలియజేశారు. క్యాన్సర్ స్క్రీనింగ్ మరియు క్యాన్సర్ వ్యాక్సినేషన్ గురించి ప్రజలలో అవగాహన తెప్పించి క్యాన్సర్ బారిన పడకుండా ప్రజలని అప్రమత్తం చేయాలని ,మమ్మోగ్రఫీ ,పాప్ స్మియర్ టెస్ట్స్ ల ద్వారా 40 సవత్సరములు పైబడిన మహిళలో బ్రేస్ట్ క్యాన్సర్ మరియు సర్విక్స్ కన్సర్ లను తొలి దశలోనే పసిగట్టి పూర్తిగా నయం చేయవచ్చని ఆయన వివరించారు. ఇప్పుడు కొన్ని రకాల క్యాన్సర్లకు వ్యాక్సినేషన్ అందుబాటులో ఉన్నదని వ్యాక్సిన్ వేయడం వల్ల 9 సంవత్సరాల నుండి 14




సంవత్సరాల లోపు పిల్లలకి గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ రాకుండా చేయవచ్చు అని తెలిపారు. చాలా వరకు ఆహారపు అలవాట్లు మార్చుకోవాలని ,మద్యం మరియు ధూమపానం అలవాట్లకి దూరంగా ఉండాలని ,శారీరక వ్యాయమనేది చాలా ముఖ్యమని ఆయన తెలిపారు.

# అంతర్జాతీయ కవితా దినోత్సవం వేడుకల్లో ఖమ్మం కవులు

**కెరటం న్యూస్ ఖమ్మం రూరల్,**
కవితలు సమాజంలో జరిగే అన్యాయాలు, అక్రమాలు, దోపిడీ వ్యవస్థలను కూల దోసేందుకు ప్రజలను చైతన్యపరిచే పతాకలని వక్తలు, కవులు ఉద్బోధించారు. అంతర్జాతీయ కవితా దినోత్సవం వేడుకల్లో భాగంగా డాక్టర్ పట్టాభి కళా పీఠం, డా. రామ సుబ్బయ్య ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం ఆంధ్రప్రదేశ్ లోని గుంటూరు ఎస్ హెచ్ ఓ మీటింగ్ హాల్ లో జాతీయ స్థాయిలో కవి సమ్మేళనం నిర్వహించారు. పట్టాభి కళా పీఠం అధ్యక్షులు డాక్టర్ తూములూరి రాజేంద్ర ప్రసాద్, తెలుగు కిరణం పత్రిక సంపాదకులు పొత్తూరి సుబ్బారావు, జర్నలిస్ట్, కవి, కార్టూనిస్ట్ బండికల్లు జమదగ్ని ఆధ్వర్యంలో కవి సమ్మేళనం నిర్వహించారు. ఈ అంతర్జాతీయ కవితా దినోత్సవం వేడుకల్లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లోని వివిధ జిల్లాలకు చెందిన వందలాది మంది కవులు పాల్గొన్నారు. ఈ వేడుకల్లో ఖమ్మం జిల్లాలోని వివిధ పట్టణ, గ్రామాలకు చెందిన




కవులు, కవయిత్రులు వికాస వేదిక సాహిత్య సంస్థ గౌరవాధ్యక్షులు బుక్కా సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి లెనిన్ శ్రీనివాస్ సారధ్యంలో పాల్గొన్నారు. కవులు, కవయిత్రులు కొత్తపల్లి కృష్ణా రావు, పెరుమాళ్ళపల్లి రమేష్ బాబు, జహీరుద్దీన్, గుమ్మడి పుల్లయ్య, మందుల వీరభద్రం, గరిడేపల్లి శోభనాద్రి, శ్రీనివాసరావు, చిలక బత్తిన వీరబాబు, యడవల్లి శైలజ, చింతమల్ల సునిత, సంధ్య పాల్గొని



సామాజిక, రాజకీయ, ప్రకృతి తదితర అంశాలతో కూడిన శీర్షికలతో రాసిన కవితలను వేదికపై పఠించి అందరి మన్ననలు అందుకున్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు కవులందర్నీ శాలువాలతో ఘనంగా సత్కరించారు. సుదూర ప్రాంతాల నుండి వచ్చి కవి సమ్మేళనంలో పాల్గొన్న వారిని ప్రత్యేకంగా అభినందించారు.



# చిన్న నల్ల బల్లిలో ఉచిత హెూమియోపతి వైద్య శిబిరం

**కెరటం న్యూస్ మార్చి 21 దుమ్ముగూడెం**
మండల పరిధి చిన్న నల్లబల్లి గ్రామంలో గురువారం ఉచిత హెూమియోపతి వైద్య శిబిరం నిర్వహించారు ఈ వైద్య శిబిరంలో. జ్వరం ఒళ్ళు నొప్పులు, జలుబు, దగ్గు ఇతర అనారోగ్య సమస్యలు ఉన్న వారిని పరీక్షించి వారికి ఉచితంగా పంపిణీ చేసారు ఈ సందర్భంగా డాక్టర్ జి రాజేష్ బాబు హెూమియోపతి వైద్యం ప్రాముఖ్యత గురించి వివరించారు, యస్ ఎన్ ఒ. మెహబూబ్, ఆశ కార్యకర్తలు చల్లమ,వెంకట లక్ష్మీ, అన్నపూర్ణ, లు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ నేత రాయలకు మున్నూరు కాపు అధ్యక్షులు సన్మానం

**కెరటం న్యూస్ ఖమ్మం**
తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ గా నియమితులైన రాయల నాగేశ్వరరావు కు మున్నూరు కాపు రాష్ట్ర అధ్యక్షులు కోండా దేవయ్య హైదరాబాద్ లో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి, శుభాకాంక్షలు తెలియజేసి శాలువా కప్పి సన్మానించారు.ఈ సందర్భంగా రాజరాజేశ్వరి అమ్మవారి చిత్రపటాన్ని రాయల నాగేశ్వరరావు కి బహుకరించారు...



# బానోత్ జమునకు కాంగ్రెస్ నెత మొహమ్మద్ జావేద్ నివాళులు

**రఘునాథ పాలెం, కెరటం న్యూస్ ప్రతినిధి**
ఖమ్మం నియోజకవర్గం రఘునాథ పాలెం మండలం హర్య తండా గ్రామానికి కాంగ్రెస్ నాయకులు బానోత్ శ్రీను నాయనమ్మ బానోత్ జముకు ఇటీవల మరణించారు. గురువారం వారి పెద్ద ఖర్మ కు హాజరు అయి వారి చిత్ర పటానికి పూల మాల వేసి నివాళి అర్పించిన ఖమ్మం నగర అధ్యక్షుడు పీసీసీ మెంబర్ మహమ్మద్ జావిద్ అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు ఈ కార్యక్రమంలో 2 వ డివిజన్ కార్పొరేటర్ మలిదు వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ నాయకులు బొడేపుడి రాజా, తార, నూనావత్ రవి, మోతీలాల్, బానోత్ రమేష్ బానోత్ బావుసింగ్, బాణోత్ రమేష్, సుమన్,తది తరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో టూల్స్ ప్రోగ్రాం పై సర్టిఫికెట్ కోర్స్

**కెరటం న్యూస్**
ప్రభుత్వ డిగ్రీ కళాశాల మధిర నందు ఏం ఎస్ ఆఫీస్ టూల్స్ ప్రోగ్రాం పై సర్టిఫికెట్ కోర్స్ నిర్వహించడం జరిగింది ఈ సర్టిఫికెట్ కోర్స్ కంప్యూటర్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో మార్చి 1 తేది నుండి 21 వ తేది వరకు నిర్వహించడం జరిగింది .గురువారం సర్టిఫికెట్ కోర్స్ ముగింపు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రిటైర్డ్ ఏం పీ డీ వో మాధవరపు నాగేశ్వరరావు హాజరు కావడం జరిగింది. ఈ సర్టిఫికెట్ కోర్స్ ఎంతో విజయవంతంగా నిర్వహించబడిందని విద్యార్థులు దీనివలన కంప్యూటర్ బేసిక్స్ పైన అవగాహన కల్పించుకోగలిగారని కళాశాల ప్రిన్సిపల్ ఏ ఎల్ ఎన్ శాస్త్రి తెలపడం జరిగింది. కార్యక్రమం ముఖ్యఅతిథిగా హాజరైన మాధవరపు నాగేశ్వరావు ప్రసంగిస్తూ కళాశాల అభివృద్ధికి ఇప్పటివరకు తీసుకున్న కార్యక్రమాలు వివరిస్తూ పూర్వ విద్యార్థిగా కళాశాలకు మున్ముందు ఎంతో చేయూతనియడం జరుగుతుందని తెలియజేశారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ కే.రవి ప్రసంగిస్తూ కళాశాలలో ఇలాంటి కార్యక్రమాలను మున్ముందు ఎక్కువగా నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు.కార్యక్రమంలో అధ్యాపకులు జి. అరుణ, డా.పీ.సుజాత, డా.వీరన్న, ఎమ్.శ్రీనివాసరావు,అధ్యాపకేతర బృందం మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# సాగుభూమి, స్థలాల కోసం పోరాటాలు చేయాలి

- సిపిఎం మండల కార్యదర్శి కెవి రామిరెడ్డి



**కెరటం న్యూస్-నేలకొండపల్లి 21**
పేదలు సాగుభూమి ఇళ్ల స్థలాలు, ఇల్లు, రేషన్ కార్డులు పింఛన్లు వంటి అనేక సమస్యల పరిష్కారం కోసం రానున్న కాలంలో పోరాటాలు నిర్వహించాలని సిపిఐ(ఎం) మండల కార్యదర్శి కె.వి.రామిరెడ్డి పిలుపునిచ్చారు. గురువారం పార్టీ కార్యాలయం రావెళ్ల సత్యనారాయణ భవనంలో వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు సిపిఐ(ఎం) సీనియర్ నాయకురాలు, అమరజీవి మల్లు స్వరాజ్యం ద్వితీయ వర్ధంతి సభను పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తొలుత ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం ఐద్వా మండల కార్యదర్శి బెల్లం లక్ష్మీ అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ మల్లు స్వరాజ్యం దోపిడీ లేని సమాజ నిర్మాణం కోసం అహర్నిశలు పోరాడారని కొనియాడారు. సాయుధ రైతాంగ పోరాటంలో వెట్టిచాకిరి విముక్తి కోసం, దున్నేవాడికే భూమి కావాలని పోరాడి నేటి మహిళా సమాజానికి ఆదర్శంగా నిలిచారన్నారు. నాటి పోరాటంలో అనేక ఫలితాలు సాధించిన నేటికీ పేద ప్రజలకు, అణగారిన వర్గాలకు, సాగుభూమి అందని ద్రాక్షగానే మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళా హక్కుల కోసం, స్వేచ్ఛ స్వాతంత్రాల కోసం ఆమె చూపిన పోరాట పటిమ, తెగువ నేటి తరానికి స్ఫూర్తిదాయకమన్నారు. మహిళా హక్కులు సంపూర్ణంగా సాధించాలంటే, పేదలకు సాగుభూమి దక్కాలంటే మల్లు స్వరాజ్యాన్ని స్ఫూర్తిగా తీసుకొని మరో భూ పోరాటం చేయాల్సిందేనన్నారు. మల్లు స్వరాజ్యమ్మను స్ఫూర్తిగా తీసుకొని పేదలందరూ ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, ఏటుకూరి రామారావు, రచ్చ నరసింహారావు, కట్టెకోల వెంకటేశ్వర్లు, దుగ్గి వెంకటేశ్వర్లు, సామల మల్లికార్జునరావు, మందడపు ప్రకాశరావు, నాగేశ్వరరావు పాల్గొన్నారు.



## ఘనంగా ఇంటర్నేషనల్ ఫారెస్ట్ డే.

**కెరటం న్యూస్ మధిర**
మధిర ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో మధిర పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద ఇంటర్నేషనల్ ఫారెస్ట్ డే ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇల్లద్దులపాడు ఫారెస్ట్ ఆఫీస్ నుండి మధిర అంబేద్కర్ సెంటర్ వరకు మార్చ్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ మాట్లాడుతూ చెట్లు పెంచడం, అడవి యొక్క ప్రాముఖ్యతను గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో బీట్ ఆఫీసర్లు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణే ఎవియస్‌కు ఘనమైన నివాళి




**కెరటం న్యూస్ ఖమ్మం**
ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షించుకోవడం కోసం పోరాటాలు చేయడమే ఉపాధ్యాయ ఉద్యమ ఆదర్శ నేత, అమరజీవి అప్పారి వెంకటస్వామికి ఘనమైన నివాళి అవుతుందని టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జీవీ నాగమల్లేశ్వ రరావు, పారుపల్లి.నాగేశ్వరరావు నివాళులర్పిం చారు. యుటియఫ్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి అప్పారి వెంకటస్వామి (ఏ వీ ఎస్) 23వ వర్ధంతి సభ స్థానిక యుటిఎఫ్ కార్యాలయం నందు జిల్లా అధ్యక్షుడు జీవీ నాగమల్లేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈ సభలో టియస్ యుటియఫ్ రాష్ట్ర నాయకులు మహబూబ్ అలీ, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ "ప్రాంతాలవారీగా, క్యాడర్ల వారీగా, మేనేజ్ మెంట్ల వారీగా ఉపాధ్యాయ ఉద్యమం చీలిపోయిన సందర్భంలో అందర్నీ ఏకతాటిపైకి తెచ్చేందుకు ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ను స్థాపించి, అధ్యయనం, అధ్యాపనం, సామాజిక స్పృహ లక్ష్యాలుగా రాష్ట్రంలో అగ్రగామి సంఘంగా తీర్చిదిద్దారన్నారు. ఉపాధ్యాయుని సామాజిక హెూదా పెంపుదలకు, ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకు ఉద్యమాలు రూపొందించడంలో అప్పారి కీలక భూమిక పోషించారన్నారు. ఉద్యమ కార్యకర్తలలో మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా, శాస్త్రీయ వైఖరులు పెంచడానికి పాటుపడ్డారన్నారు. పౌరుల్లో, విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం పెంచడం రాజ్యాంగం ప్రకారం ప్రతి ఒక్కరి బాధ్యత అని, ఎవియస్ స్ఫూర్తితో ఆ విధమైన కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా "పౌరసత్వ సవరణ చట్టం- పరిణామాలు" అనే అంశంపై ప్రముఖ న్యాయవాది జక్కంపూడి నాగేశ్వరరావు మాట్లాడారు. భిన్న భాషలు, మతాలు, ప్రాంతాలు గల వైవిధ్య భారత దేశంలో పౌరసత్వ సవరణ చట్టాన్ని అమలు చేయడం సాధ్యం కాదని, మతాల ఆధారంగా పౌరసత్వం ఇవ్వడం రాజ్యాంగం ప్రకారం సరి కాదని వివరించారు. పౌరసత్వ సవరణ చట్టం అమలు అయితే దేశంలో అశాంతి నెలకొంటుందని తెలియజేశారు. ప్రజలందరినీ ఐక్యం చేసే విధంగా ప్రభుత్వాల చర్యలు ఉండాలని సూచించారు. ఈ సమావేశంలో టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు షేక్. మహబూబ్ అలీ, బండి.నర్సింహారావు, రాందాస్, జిల్లా నాయకులు బుర్రి వెంకన్న, షమీ,రాంబాబు, షేక్. రంజాన్, గీత, పి.సురేష్, ఉద్దండ్ షరీఫ్, ఎస్.సతీష్ పూర్వ నాయకులు రాజశేఖర్, వీరబాబు పాల్గొన్నారు.




## అనుములకి ఎనుములకి తేడా తెలియకుండా మాట్లాడుతున్నారు

- సీఎం రేవంత్ రెడ్డిపై బురదజల్లే ప్రయత్నం
- ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ మండిపాటు

**(కెరటం న్యూస్ హైదరాబాద్,మార్చి21)**
బీఆర్ఎస్ సోషల్ మీడియా సభ్యులు సీఎం రేవంత్ రెడ్డిపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని, అనుములకి ఎనుములకి తేడా తెలియకుండా మాట్లాడుతున్నారంటూ ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ మండిపడ్డారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ.. చిత్రపురి సొసైటీలో జరిగిన అవినీతికి సీఎం రేవంత్ రెడ్డికి ఏంటి సంబంధమని ఆయన ప్రశ్నించారు. ఎప్పుడైనా రేవంత్ సోదరులో మహేంద్ర రెడ్డి అనే పేరు విన్నారా..? అని ఆయన ప్రశ్నించారు. నిజంగా మీ దగ్గర ఆధారాలు ఉంటే ప్రభుత్వానికి ఇవ్వండి తప్పకుండా వారిపై మా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, నిజంగా తప్పు చేస్తే మా కాంగ్రెస్ ప్రభుత్వం ఎవరిని వదిలిపెట్టదన్నారు. కానీ అనవసరంగా కావాలని ఆరోపణలు చేస్తే చూస్తూ ఉరుకోమని, బీఆర్ఎస్ కి చిత్తశుద్ధి ఉంటే మిరే కదా గతంలో ప్రభుత్వం ఉంది మరి ఎందుకు చర్యలు తీసుకోలేదు..? అని ఆయన మండిపడ్డారు. అంతేకాకుండా..'అసలు బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నపుడు మేము ఏమి చేయలేదు అన్నట్లు మాట్లాడుతున్నారు. గతంలో మీడియా ను ,సోషల్ మీడియా ను బీఆర్ఎస్ కేసీఆర్ ఎలా అణిచివేశారో అందరికి తెలుసు. హుజురాబాద్ లో నా ఫోన్ తీసుకొని కేస్ పెట్టింది మర్చిపోయారు. పంటకు గిట్టుబాటు ధర ఇవ్వాలని కోరిన మిర్చి రైతులకు సంకెళ్లు వేసిన సంఘటన అప్పుడే మర్చిపోయారా.. ప్రభుత్వం చేసిన తప్పులను ఎత్తి చూపుతారని ధర్నా చౌక్ ఎత్తేసిన్నపుడు మాట్లాడని వారు ఇప్పుడు మాట్లాడుతున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం లో ఇంట్లోకి వచ్చి అరెస్ట్ లు చేసిన సంఘటనలు మర్చిపోయారా.. నేను మాజీ సీఎం కేసీఆర్ గారి పుట్టిన రోజు చేస్తే.ఒక గాడిదకు ఫోటో వేస్తే గడిగా దొంగతనం జరిగిందని సుమోటోగా కేసులు పెట్టారు. నేను చేసిన కార్యక్రమం ఒకదగ్గరైతే సుమోటోగా రెండు చోట్లా కేసులు పెట్టారు. పోలీస్ స్టేషన్ తీసుకెళ్ళకుండా ఒక అధికారి ఇంటిపై రూమ్ లో లాక్ చేసి పెట్టారు. ఈ రోజు మీ పోస్ట్ పై ఫిర్యాదు చేస్తూ పోలీసులు వారిపని వారు చేశారు. మాది ప్రజా ప్రభుత్వం మీ బీఆర్ఎస్‌ల కాదు.. తప్పు చేసింది ఎవరైనా ఉరుకొము. కానీ ఆధారాలతో రండి ఊరికే బురదజల్లే ప్రయత్నం చేస్తే మాత్రం చూస్తూ ఉరుకొము. మేము బీఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ లుగా ఉన్నాము ఏమైనా మాట్లాడొచ్చు అంటే కుదరదు%ా% లేనిపోని ఆరోపణలు చేస్తే ప్రభుత్వం చూస్తూ ఉరుకోదు తనపని తను చేసుకుపోతుంది. భజనలు చేయడం మానుకోండి. అనవసరంగా మా సీఎం గారి పై లేనిపోని ఆరోపణలు చేస్తే వదిలిపెట్టము. క్రిశాంక్ అన్న మీరు ఎప్పుడు మాలగా చెప్పలేదు. నేను మీడియా ముందు చెప్తున్నాను ఆధారాలు తీసుకొని అమరవీరుల స్థూపం వద్దకు రండి. డీజీపీ ఆఫీస్ కు వెళ్దాం..ఎవరు తప్పు చేసిన చర్యలు తీసుకుంటారు. క్రిశాంక్ అన్న కాంగ్రెస్ లో ఉన్నపుడు ఇద్దరం కలిసి ఉద్యమాలు చేస్తే ఇద్దరి పై కేసులు పెట్టిన విషయం మర్చిపోయారా.. అవస్తవాలు చెప్పడం మానుకోండి.. మీరు కేటీఆర్ ,కవిత ఆ కుటుంబం మెప్పు పొందలనుకుంటే బీఆర్ఎస్ ప్రభుత్వం లో ఎలాంటి అభివృద్ధి జరుగాకపోయి జరిగిందని చెప్పుకోండి. మీకు కావాల్సిన ఎమ్మెల్యే టికెట్ కోసం ఇలా మా ప్రభుత్వం పై అవస్తవాలు మాట్లాడడం మానుకోండి. కానీ మా సీఎం గారికి పై అనవసరంగా ఆరోపణలు చేయకండి. ఇలా అనవసరమైన ఆరోపణలు సోషల్ మీడియా లో చేస్తే ప్రభుత్వం తన పని తాను చేసుకొనిపోతుంది.' అని బల్మూరి వెంకట్ వ్యాఖ్యానించారు.

# ఆపరేషన్ గరుడ..

- విశాఖ సీపోర్ట్‌లో 25వేల కేజీల డ్రగ్స్ స్వాధీనం
- షిప్పింగ్ కంటైనర్‌లో తరలిస్తున్న వైనం



**కెరటం న్యూస్ విశాఖ,మార్చి21)**
ఆపరేషన్ గరుడ'లో భాగంగా డ్రై ఈస్ట్‌తో మిక్స్ చేసిన దాదాపు 25వేల కేజీల డ్రగ్స్‌ను సీబీఐ స్వాధీనం చేసుకుంది. డ్రగ్స్‌ను కలిగి ఉన్న షిప్పింగ్ కంటైనర్‌ను అదుపులోకి తీసుకుని.. మొత్తం సరుకును సీజ్ చేసి, కేసు నమోదు చేశారు. "ఆపరేషన్ గరుడ"లో భాగంగా అంతర్జాతీయ స్థాయిలో వ్యవస్థీకృత డ్రగ్స్ కార్టెల్స్‌పై పోరాటంలో భాగంగా ఇంటర్‌పోల్ ద్వారా అందిన సమాచారంతో విశాఖ కస్టమ్స్ డిపార్ట్‌మెంట్ సహాయంతో విశాఖపట్నం ఓడరేవులోని షిప్పింగ్ కంటైనర్‌ను సీబీఐ అదుపులోకి తీసుకుంది. ఈ కంటైనర్‌ను భారతదేశంలోని విశాఖపట్నంలో డెలివరీ చేయడానికి "శాంటోస్ పోర్ట్, బ్రెజిల్" నుండి విశాఖపట్నం ఆధారిత ప్రైవేట్ కంపెనీ అయిన కన్సిగ్నీ పేరుతో బుక్ చేయబడింది. కంటైనర్‌లో 25,000 వేల కిలోల డ్రగ్స్ ఉన్నట్లు తెలిసింది. బ్రెజిల్ నుంచి విశాఖ తీరానికి ఈ కంటైనర్ వచ్చింది.అయితే, ప్రాథమిక పరీక్షలో, నార్కోటిక్స్ పదార్థాలను గుర్తించే యంత్రాంగాల ద్వారా, రవాణా చేయబడిన మెటీరియల్‌లో ఇన్‌యాక్టివ్ డ్రైడ్ ఈస్ట్‌తో కలిపిన నార్కోటిక్ డ్రగ్స్ ఉన్నట్లు తెలుస్తోంది. మొత్తం సరుకును స్వాధీనం చేసుకున్నారు. అడ్రస్ ఆధారంగా సీబీఐ కేసు నమోదు చేసింది. సాధారణంగా కట్టింగ్ ఏజెంట్లు అని పిలువబడే ఇతర పదార్థాలతో కలపడం ద్వారా మాదక ద్రవ్యాలను దిగుమతి చేసుకోవడంలో అంతర్జాతీయ నేర నెట్‌వర్క్ ప్రమేయాన్ని ఆపరేషన్ సూచిస్తుంది. గతంలో కూడా, ఇంటర్‌పోల్ ఇన్‌పుట్‌ల ఆధారంగా అంతర్జాతీయ స్థాయిలో మాదకద్రవ్యాల మహమ్మారిని ఎదుర్కోవడంలో తన నిబద్ధతను కొనసాగించడానికి సీబీఐ ఎన్‌డీపీఎస్ చట్టం కింద కార్యకలాపాలు నిర్వహించింది. నేరాలను నమోదు చేసింది. ఈ విషయంలో తదుపరి విచారణ కొనసాగుతోంది.

## అడవులతోనే మానవ మనుగడ

### వాటిని కాపాడుకోవాలి: మంత్రి సురేఖ

**కెరటం న్యూస్ హైదరాబాద్,మార్చి21)**
అడవులను సంరక్షించుకునే దిశగా అడుగులు వేయాలని మంత్రి కొండా సురేఖ అన్నారు. అడవులు తగ్గి పర్యావణంలో సమతుల్యత లోపించి విపత్తుల బారిన పడుతున్నామని చెప్పారు. ప్రపంచ అటవీ దినోత్సవం సందర్భంగా మంత్రి స్పందించారు. తెలంగాణలో 24.05 శాతం ఉన్న అడవుల విస్తీర్ణాన్ని జాతీయ అటవీ విధానం ప్రకారం 33 శాతానికి పెంచే దిశగా కార్యాచరణను అమలు చేస్తున్నామని తెలిపారు. ప్రకృతి మాత్రమే శాశ్వతమైనదనే సత్యాన్ని గుర్తిస్తే బాగుంటుందని మంత్రి అన్నారు. మానవ మనుగడకు ఆధారంగా నిలుస్తున్న అడవులను జాగ్రత్తగా కాపాడుకునేలా ఉద్యమించాలని కోరారు. ప్రకృతిని సంరక్షిస్తూ, ప్రకృతితో మమే కమై జీవించడమే అర్థవంతమైన జీవితమని తెలి పారు. అడవులను జాగ్రత్తగా కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పై ఉన్నదని చెప్పారు. 'అడవులు, ఆవిష్కరణలు : మెరుగైన ప్రపంచం కోసం కొత్త పరిష్కారాలు' థీమ్ తో ప్రపంచ వ్యాప్తంగా అటవీ దినోత్సవాన్ని నిర్వహించు కుంటున్నామని మంత్రి సురేఖ తెలిపారు.

# కార్యకర్తలు సైనికుల్లా పనిచేశారు

- మల్కాజ్‌గిరి నాయకుల గొప్పతనం వల్లే సిఎం అయ్యా..
- కార్యకర్తలు భుజాలపై మోసి నన్ను ఢిల్లీకి పంపించారు
- దేశంలోనే అతిపెద్ద పార్లమెంట్ స్థానం మల్కాజ్‌గిరి
- సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు
- మల్కాజ్‌గిరి పార్లమెంట్ నేతలతో సమీక్ష



**కెరటం న్యూస్ హైదరాబాద్,మార్చి21)**
మల్కాజ్‌గిరి పార్లమెంట్ నేతలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. నేను సీఎంగా ఇప్పుడు ఇక్కడ మాట్లాడగలుగుతున్నానంటే ఆ గొప్పతనం మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ నాయకులదన్నారు. ఆనాడు నాయకులు అమ్ముడుపోయినా కార్యకర్తలు భుజాలపై మోసి గెలిపించి నన్ను ఢిల్లీకి పంపించారన్నారు. 2,964 బూత్ లలో ప్రతీ బూత్ లో ఒక సైనికుడిలా కార్యకర్తలు పనిచేశారని ఆయన వ్యాఖ్యానించారు. దేశంలోనే అతిపెద్ద పార్లమెంట్ స్థానం మల్కాజిగిరి అని, నాటి మల్కాజిగిరి గెలుపు తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రి స్థాయికి ఎదిగేలా చేసిందన్నారు సీఎం రేవంత్ రెడ్డి. కేసీఆర్ పతనం 2019 మల్కాజిగిరి పార్లమెంట్ నుంచే మొదలైందని, వందరోజులు పూర్తిగా పాలనపైనే దృష్టి పెట్టామని ఆయన వ్యాఖ్యానించారు. అంతేకాకుండా..'మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్యశ్రీ 10లక్షలకు పెంపు, రూ.500 లకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకాలను అమలు చేసుకుంటున్నాం.. మూడు నెలల్లోనే 30వేల ఉద్యోగాలు ఇచ్చిన ఘనత మన ప్రభుత్వానిది.. మల్కాజిగిరి అభివృద్ధి కోసం కేంద్రంతో సఖ్యతగా ఉండి స్కైవేల నిర్మాణానికి శంఖుస్థాపన చేసునుకున్నాం.. మెట్రో, ఎంఎంటీఎస్ రావాలన్నా.. జవహర్ నగర్ డంపింగ్ యార్డు సమస్య తీరాలన్నా.. కాంగ్రెస్ ను గెలిపించుకోవాలి. తెలంగాణ రాష్ట్రమంతా తుఫాను వచ్చినట్లు గెలిచినా మల్కాజిగిరి పార్లమెంట్ లో ఫలితాలు ఆశించిన స్థాయిలో రాలేదు. ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో కనీసం 4 స్థానాలు గెలిస్తే అభివృద్ధి చేసేందుకు అవకాశం ఉండేది.. అందుకే మల్కాజిగిరి పార్లమెంట్ స్థానంలో కాంగ్రెస్ జెండా ఎగరాలి%ా% అప్పుడే మన ప్రాంతం అభివృద్ధి చేసుకునే అవకాశం ఉంటుంది. మన ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకోవడానికి మనకు అవకాశం వచ్చింది.. పార్లమెంట్ తో పాటు కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లోనూ కాంగ్రెస్ గెలవాలి.. హెూలీ పండగలోగా అధిష్టానం అభ్యర్థులను ప్రకటిస్తుంది. కష్టపడిన వారిని ప్రభుత్వంలో భాగస్వాములను చేసే బాధ్యత నాది. మనకుబలమైన నాయకత్వం ఉంది.. సమన్వయంతో ముందుకెళ్ళాల్సిన అవసరం ఉంది. ఏడు అసెంబ్లీ నియోజకవర్గానికి పోటీ చేసిన అభ్యర్థులు ఒక ఐదుగురు సభ్యులతో కమిటీ వేసుకోవాలి. వారికి పోలింగ్ బూత్ ల వారీగా పని విభజన చేసుకుని సమీక్ష చేసుకోవాలి. రేపు సాయంత్రం కంటోన్మెంట్ లో కార్యకర్తల సమావేశం నిర్వహించుకోవాలి. ఉదయం 7 గంటలకే నాయకులు బస్తీ బాట పట్టాల్సిందే.. ప్రణాళికబద్దంగా ప్రచారం నిర్వహించుకోవాలి.. మల్కాజిగిరి క్యాంపెయిన్ మోడల్ రాష్ట్రమంతా అనుసరించేలా నిర్వహించాలి. ఈ ఎన్నికలు ప్రతిష్టాత్మకం. మల్కాజిగిరి పార్లమెంట్ ఎన్నిక అభ్యర్థిది కాదు%ా% ముఖ్యమంత్రిది.. నా బలం.. నా బలగం మీరే%ా% ఎట్టి పరిస్థితుల్లో మల్కాజిగిరిలో కాంగ్రెస్ జెండా ఎగరాల్సిందే..' అని ఆయన వ్యాఖ్యానించారు.